సాక్షి అనంతపురం

ఆదివారం । 13 । ఏప్రిల్ । 2025



చీనీ టన్ను రూ.19,510

అనంతపురం మార్కెట్‌యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.19,510 పలికాయి.



రమణీయం.. కల్యాణం

జయ జయ రంగనాథస్వామి నామ సంకీర్తనలు.. వేదపండితుల వేదోక్త మంత్రాల నడుమ రంగనాథుడి పరిణయం రమణీయంగా జరిగింది.

8లో

గరిష్ఠం/కనిష్ఠం

39.1°/21.3°

జిల్లా అంతటా శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. వేసవితాపం కొనసాగింది. నైరుతి దిశగా గంటకు 8 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో చోటు



అనంతపురం కార్పొరేషన్: వైఎస్సార్ సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో ఉమ్మడి జిల్లా నుంచి ఐదుగురు నేతలకు చోటు దక్కింది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీని పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించారు. నూతనంగా నియమితులైన పీఏసీ సభ్యులను ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మాజీ మంత్రులు డాక్టర్ సాకే శైలజానాథ్, మాలగుండ్ల శంకర్ నారాయణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ కమిటీలో ఉన్నారు.

క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా ప్రకాష్ రెడ్డి

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వైఎస్సార్ సీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. జిల్లా నుంచి గతంలో ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి ఈ స్థానంలో ఉండేవారు. తాజాగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి అవకాశం కల్పించారు.

17న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్

అనంతపురం అర్బన్: కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 17న ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమాధికారి రాధిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

గాలీవాన నష్టం రూ.10 కోట్లు



గాలీవానకు గుమ్మఘట్ట మండలం రేకులకుంటలో విరిగిపోయిన చీనీ చెట్లు

అనంతపురం అగ్రికల్చర్: గాలీవాన అన్నదాతలను బెంబేలెత్తిస్తోంది. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు 13 మండలాల పరిధిలో 5 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. వజ్రకరూరులో 37.2 మి.మీ, కంబదూరు- 26.4, గుంతకల్లు-22, బ్రహ్మసముద్రం- 17.2, కుందుర్పి-16.6, విడపనకల్లు-10.2 మి.మీ వర్షపాతం నమోదైంది. పామిడి, గుమ్మఘట్ట, కళ్యాణదుర్గం, బెళుగుప్ప, ఆత్మకూరు, గుత్తి, శెట్టూరు మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు వీచాయి. ఈ క్రమంలో వరి, మొక్కజొన్న, పత్తి, అరటి, మామిడి, చీనీ, బొప్పాయి, దానిమ్మ, బీర, కాకర పంటలు దెబ్బతిని రూ.10 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. రాగల మూడు రోజులు కూడా జిల్లాకు తేలికపాటి వర్షసూచన ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

రేపు ఫిర్యాదుల స్వీకరణ ఉండదు

అనంతపురం అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న (సోమవారం) కలెక్టరేట్‌లో ఫిర్యాదుల స్వీకరణ ఉండదు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు ఉన్నందున కార్యక్రమం నిర్వహించడం లేదని కలెక్టర్ వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తీర్ణత పెరిగినా.. ఫ్ఛ్!



ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాలో గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం పెరిగినా... రాష్ట్రంలో స్థానం మాత్రం తగ్గింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో గతేడాది 60 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 16వ స్థానంలో నిలవగా ఈసారి 3 శాతం పెరిగి 63 శాతం ఉత్తీర్ణత నమోదు చేసింది. రాష్ట్రంలో మాత్రం 17వ స్థానంలో నిలిచింది. ఇక.. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లోనూ జిల్లా గతేడాదికంటే ఈ సారి మూడు స్థానాలు కిందకు దిగజారింది. గతేడాది 10వ స్థానంలో ఉండగా ఈ సారి 13వ స్థానానికి పడిపోయింది.

- ఇంటర్ ఫలితాల్లో గతేడాదితో పోల్చితే తగ్గిన 'అనంత' స్థానం
- మొదటి సంవత్సరం ఫలితాల్లో 17.. 'ద్వితీయ' ఫలితాల్లో 13వ స్థానం
- ప్రథమ సంవత్సరంలో 22,824 మందికి గాను 14,439 మంది విద్యార్థులు పాస్
- ద్వితీయ సంవత్సరంలో 19,541 మందికి 15,632 మంది ఉత్తీర్ణత
- మెరిసిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

అనంతపురం ఎడ్యుకేషన్: ఇంటర్ ఫలితాలు శనివారం ఉదయం 11 గంటలకు విడుదలయ్యాయి. జిల్లాలో మొత్తం 22,824 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయగా 14,439 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 19,541 మంది పరీక్షలు రాయగా 80 శాతంతో 15,632 మంది ఉత్తీర్ణత సాధించారు. వివిధ గ్రూపుల్లో ప్రభుత్వ యాజమాన్య కళాశాలల విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేట్ విద్యార్థులతో పోటీ పడుతూ మార్కులు సాధించారు.

- 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 42.45 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.మొత్తం 3,501 మందికి గాను 1,486 మంది పాస్ అయ్యారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 84.54 శాతంతో 82 మంది ఉత్తీర్ణత సాధించారు. బొమ్మనహాళ్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. 213 మంది విద్యార్థులకు గాను 70.89 శాతంతో 151 మంది పాస్ అయ్యారు. తృతీయ స్థానంలో నిలిచిన కణేకల్లు కళాశాలలో 226 మంది విద్యార్థులకు గాను 68.14 శాతంతో 154 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక బెళుగుప్ప జూనియర్ కళాశాల చివరి స్థానంలో నిలిచింది. ఇక్కడ 21 మంది విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు పాస్ అయ్యారు. అలాగే అనంతపురం ఎస్‌ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కళాశాలలో 302 మందికి గాను 23.18 శాతంతో 70 మంది, గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్ కళాశాలలో 395 మందికి గాను 22.53 శాతంతో 89 మంది, బ్రహ్మసముద్రం హైస్కూల్ ప్లస్‌లో 20 మందికి గాను 5 మంది ఉత్తీర్ణులయ్యారు.
- కేజీబీవీలు 63.89 శాతం ఉత్తీర్ణత సాధించాయి. 720 మందికి గాను 460 మంది పాస్ అయ్యారు. కూడేరు కేజీబీవీలో 39 మంది బాలికలకు గాను అందరూ ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కణేకల్లు కేజీబీవీలో 22 మందికి గాను 20 మంది, తృతీయస్థానంలో నిలిచిన బొమ్మనహాళ్ కేజీబీవీలో 36 మందికి గాను 30 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక చివరి స్థానంలో నిలిచిన తాడిపత్రి కేజీబీవీలో 20 మందికి గాను కేవలం ముగ్గురు విద్యార్థినులు పాస్ అయ్యారు.
- మోడల్ స్కూళ్లలో 57.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. 1,958 మంది విద్యార్థులకు గాను 1,118 మంది పాస్ అయ్యారు. మొదటి స్థానంలో నిలిచిన తాడిపత్రి మోడల్ స్కూల్‌లో 78 మందికి గాను 63 మంది, ద్వితీయ స్థానంలో నిలిచిన పుట్లూరు మోడల్ స్కూల్‌లో 62 మందికి 50 మంది,తృతీయ స్థానంలో నిలిచిన కణేకల్లు స్కూల్‌లో 62 మందికి గాను 49 మంది ఉత్తీర్ణత సాధించగా, చివరి స్థానంలో నిలిచిన యాడికి మోడల్ స్కూల్‌లో 88 మందికి గాను 21 మంది పాస్ అయ్యారు.

కణేకల్లు రెసిడెన్షియల్ 100 శాతం ఉత్తీర్ణత..

రెసిడెన్షియల్ కళాశాలల్లో 3,222 మందికి గాను 1,941 మంది (60.24 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కణేకల్లు కళాశాలలో 58 మంది పరీక్షలు రాస్తే అందరూ పాస్ అయ్యారు.ద్వితీయ స్థానంలో నిలిచిన కురుగుంట ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో 69 మందికి 68, తృతీయ స్థానంలో ఉన్న ఉరవకొండ ఏపీఎస్‌డబ్ల్యూఆర్(బాలికల)లో 23 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించారు. చివరి స్థానంలో నిలిచిన గొల్లలదొడ్డి ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర కళాశాలలో 42 మందికి గాను కేవలం ఐదుగురే గట్టెక్కారు.

రెండింటా బాలికలదే హవా

జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ రెండింటా బాలికలే హవా కనబరిచారు. మొదటి సంవత్సరం పరీక్షల్లో 10,915 మంది బాలురకు గాను 6,219 మంది (57 శాతం) ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 11,909 మందికి గాను 8,220 మంది (69 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 9,289 మంది బాలురకు గాను 6,967 మంది (74 శాతం) ఉత్తీర్ణత సాధించగా,బాలికలు 10,252 మందికి గాను 8,716 మంది (85 శాతం) పాస్ అయ్యారు.

- ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి మొదటి సంవత్సరంలో 1,026 మంది బాలురకు గాను 290 మంది 28 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 1,085 మందికి గాను 810 మంది 75 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 795 మంది బాలురకు గాను 535 మంది (67 శాతం), బాలికలు 870 మందికి గాను 778 మంది (89 శాతం) పాస్ అయ్యారు.

ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలు నాలుగేళ్లలో ఇలా..

2022	2023	2024	2025
46%	57%	60%	63%

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలు నాలుగేళ్లలో ఇలా...

2022	2023	2024	2025
55%	67%	78%	80%

దిగజారిన 'ద్వితీయ' ఫలితాలు

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో గతేడాదికంటే ఈ సారి మూడు స్థానాలు కిందకు దిగజారింది. గతేడాది 10వ స్థానంలో ఉండగా ఈ సారి 13వ స్థానానికి పడిపోయింది. ఉత్తీర్ణత శాతం మాత్రం గతేడాది కంటే ఈసారి రెండుశాతం పెరగడం విశేషం. మొత్తం 19,541 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 80 శాతంతో 15,632 మంది ఉత్తీర్ణత సాధించారు.

మోడల్ స్కూళ్లలో 72.83 శాతం ఉత్తీర్ణత

జిల్లాలోని మోడల్ స్కూళ్ల విద్యార్థులు 72.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. 1,384 మంది విద్యార్థులకు గాను 1,008 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటిస్థానంలో నిలిచిన కణేకల్లు మోడల్ స్కూల్‌లో 33 మందికి గాను 30 మంది, ద్వితీయస్థానంలో నిలిచిన తాడిపత్రి మోడల్ స్కూల్‌లో 38 మందికి గాను 33, తృతీయస్థానంలో నిలిచిన పుట్లూరు స్కూల్‌లో 35 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత సాధించగా, చివరి స్థానంలో నిలిచిన విడపనకల్లు మోడల్ స్కూల్‌లో 21 మందికి గాను 11 మంది పాస్ అయ్యారు.

ఆత్మకూరులో ఒక్కరే ఫెయిల్

జిల్లాలోని 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సీనియర్ ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం 70.01గా నమోదయ్యింది. ఆత్మకూరు జూనియర్ కళాశాల ప్రథమస్థానం దక్కించుకుంది. 90 మంది విద్యార్థులకు గాను 89 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకే ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యాడు. ద్వితీయస్థానంలో నిలిచిన కణేకల్లు కళాశాలలో 195 మందికి గాను 190 మంది, తృతీయస్థానంలో నిలిచిన బొమ్మనహాళ్ కళాశాలలో 203 మందికి గాను 191 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక చివరి స్థానంలో నిలిచిన అనంతపురం కొత్తూరు బాలుర కళాశాలలో 279 మందికి గాను 115 మంది పాస్ అయ్యారు. అనంతపురం ఎస్‌ఎస్‌బీఎన్ ఎయిడెడ్ కళాశాలలో 191 మందికి గాను 33.51 శాతం ఉత్తీర్ణతతో 64 మంది, గుంతకల్లు ఎస్‌ఎస్‌జీఎస్ కళాశాలలో 310 మందికి గాను 40 శాతంతో 124 మంది ఉత్తీర్ణత సాధించారు.

కూడేరు కేజీబీవీలో వందశాతం

జిల్లాలోని కేజీబీవీల్లో విద్యార్థినులు సీనియర్ ఇంటర్‌లో 77.85 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 605 మందికి 471 మంది ఉత్తీర్ణులయ్యారు. కూడేరు కేజీబీవీలో 28 మంది బాలికలుంటే అందరూ పాస్ అయ్యారు. ద్వితీయ స్థానంలో నిలిచిన నార్పల కేజీబీవీలో 38 మందికి గాను 37 మంది, తృతీయస్థానంలో నిలిచిన బెళుగుప్ప కేజీబీవీలో 29 మందికి గాను 28 మంది పాస్ అయ్యారు. ఇక చివరిస్థానంలో నిలిచిన యల్లనూరు కేజీబీవీలో 21 మందికి గాను కేవలం ఇద్దరు విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు.

ఐదు రెసిడెన్షియల్ కళాశాలల్లో 100 శాతం..

రెసిడెన్షియల్ కళాశాలల్లో 2,454 మందికి గాను 1,901 మంది (77.47 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఐదు కళాశాలలు వందశాతం ఉత్తీర్ణత నమోదు చేయడం గమనార్హం. కురుగుంట ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో 64 మందికి 64 మంది, బి.పప్పూరు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలుర కళాశాలలో 63 మందికి గాను 63, ఉరవకొండ ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో 20 మందికి 20, కణేకల్లు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలుర కళాశాలలో 39 మందికి 39, బ్రహ్మసముద్రం ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో 35 మందికి 35 మందీ ఉత్తీర్ణత సాధించారు. గొల్లలదొడ్డి ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర కళాశాలలో 23 మందికి గాను 13 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.

జిల్లా టాపర్‌గా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకుడి కుమార్తె

పామిడి: చదువుకు పేదరికం అడ్డు కాదని ఆ విద్యార్థిని నిరూపించింది. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సమర్నాజ్ 980 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. అందరితో శభాష్ అనిపించుకుంది.సమర్నాజ్ తండ్రి షెక్షావలి అనంతపురంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ పెట్టుకొని కుటుంబాన్ని నెట్టుకొస్తుండటం గమనార్హం. ఈ సందర్భంగా సమర్నాజ్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సుభద్రమ్మ, జువాలజీ లెక్చరర్ అనిత కుమారి ప్రోత్సాహంతోనే టాపర్‌గా నిలిచానంది.



తల్లిదండ్రులు, సోదరుడితో సమర్నాజ్

జువాలజీలో పీహెచ్‌డీ చేసి ప్రొఫెసర్ కావాలన్నదే తన ఆశయమని తెలిపింది.

కేజీబీవీలకు భలే డిమాండ్

- ప్రవేశాలకు భారీగా దరఖాస్తులు
- ఎంపిక చేసి జాబితా పంపనున్న రాష్ట్ర అధికారులు

జిల్లాలో మొత్తం కేజీబీవీలు	32
6వ తరగతిలో సీట్లు	1,280
వచ్చిన దరఖాస్తులు	3,838
ఇంటర్‌లో సీట్లు	1,280
దరఖాస్తులు	2,845



కేజీబీవీ విద్యార్థినులు

అనంతపురం ఎడ్యుకేషన్: అనాథ, నిరుపేద కుటుంబాల బాలికలకు కొండంత ఆసరాగా నిలుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)కు డిమాండ్ పెరుగుతోంది. వసతితో కూడిన నాణ్యమైన చదువు అందించడంతో పాటు బాలికల రక్షణకు ఎలాంటి ఢోకా లేకపోవడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. జిల్లాలో ఈ విద్యా సంవత్సరం (2025-26)లో 6వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. జిల్లాలో మొత్తం 32 కేజీబీవీలుండగా, ప్రతి కేజీబీవీలోనూ 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 40 సీట్లను భర్తీ చేస్తారు. ఈ సారి 6వ తరగతి ప్రవేశాలకు 1,280 సీట్లకు గాను 3,838 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కళ్యాణదుర్గం కేజీబీవీకి 191, అత్యల్పంగా పెద్దపప్పూరు కేజీబీవీకి 81 దరఖాస్తులు అందాయి. ఇక.. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 1,280 సీట్లకు గాను 2,845 దరఖాస్తులు రాగా అత్యధికంగా తాడిపత్రి కేజీబీవీకి 168... అత్యల్పంగా బుక్కరాయసముద్రం కేజీబీవీకి 63 దరఖాస్తులు వచ్చాయి. ఈ మొత్తం ప్రక్రియ అంతా ఆన్‌లైన్ విధానంలో సాగింది. రాష్ట్రస్థాయి అధికారులు ఎంపిక చేసి జాబితాను జిల్లాకు పంపుతారు. అన్ని సీట్లను రిజర్వేషన్ శాతం మేరకు భర్తీ చేయనున్నారు.

ఎవరెవరికి ఎన్ని సీట్లంటే...

ఒకే కేజీబీవీలో భర్తీ చేయనున్న 40 సీట్లలో ఓసీ (ఓపెన్ కాంపిటీషన్) 15 సీట్లు, ఎస్సీ-5, ఎస్టీ-రెండు, బీసీ-ఏ-రెండు, బీసీ-బీ-3, బీసీ-డీ-2 సీట్లు, బీసీ-ఈ-1, ఓబీసీ, అనాథ తదితరులకు 10 సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఆయా కులాల పిల్లలకు అవకాశం కల్పించనున్నారు.

ఇంటర్‌లో గ్రూపులు ఇలా...

ఇంటర్‌కు సంబంధించి అన్ని కేజీబీవీల్లో అన్ని గ్రూపులు అందుబాటులో ఉండవు. కొన్నిచోట్ల కొన్ని గ్రూపులు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎంపీసీ గ్రూపు ఐదు కేజీబీవీలు, బైపీసీ 9 కేజీబీవీలు, ఎంఈసీ రెండు కేజీబీవీల్లో, సీఈసీ 8 కేజీబీవీలు, ఎంపీహెచ్‌డబ్ల్యూఓ నాలుగు కేజీబీవీలు, పీఎస్‌టీటీ రెండు కేజీబీవీలు, ఎంఎల్‌టీ, సీఎస్‌ఈ కోర్సు ఒక్కో కేజీబీవీలో అందుబాటులో ఉన్నాయి.

సమాచారం తెలియజేస్తాం..




కేజీబీవీల్లో ప్రవేశాలకు డిమాండ్ పెరిగింది. పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఆయా రిజర్వేషన్లకు కేటాయించిన మేరకు రాష్ట్రస్థాయిలోనే సీట్లు భర్తీ చేసి జాబితాను జిల్లాకు పంపుతారు.జిల్లాస్థాయిలో ఎంపికకు ఏమాత్రం సంబంధం ఉండదు. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులకు సమాచారం తెలియజేస్తాం.

– టి.శైలజ, సమగ్రశిక్ష ఏపీసీ

మేమున్నామని.. మీకేం కాదని

- లింగమయ్య కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండ
- రూ. 5 లక్షల ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి

రాప్తాడురూరల్: టీడీపీ నాయకుల చేతిలో దారుణ హత్యకు గురైన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్య కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా నిలిచింది. ఈ నెల 8న వారి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన ఆదేశాలతో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు శనివారం అనంతపురంలోని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నివాసంలో లింగమయ్య భార్య రామాంజనమ్మ, కుమారులు హరి, శ్రీనివాసులుకు చెక్‌ను అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి చేతుల మీదుగా చెక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామగిరి ఆదిరెడ్డి, కాటికానికాలువ జనార్దన్‌రెడ్డి, బిల్లే మంజునాథ్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఐశ్వర్య రాజేష్

అనంతలో 'ఐశ్వర్య' సందడి

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఫేం ఐశ్వర్య రాజేష్ శనివారం అనంతపురంలో సందడి చేశారు. జోస్‌అలుక్కాస్ బంగారు దుకాణం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమెను చూసేందుకు ప్రేక్షకులు తరలివచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



నటిని చూసేందుకు తరలివచ్చిన ప్రేక్షకులు

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలకు అర్హులైన ఎస్సీలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ (ఇన్‌చార్జ్) రాధిక తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు 823 యూనిట్లు కేటాయించారన్నారు. ఈ నెల 14 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో http//apobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

14న అంబేడ్కర్ జయంతి

ఈ నెల 14 న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డీడీ రాధిక తెలిపారు. కలెక్టర్, ఉన్నతాధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఉదయం 10 గంటలకు పూలమాలలతో నివాళులర్పిస్తారన్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సభ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మేధావులు, కవులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

ఇంటర్ ఫెయిల్
పాస్ గ్యారంటీ కోచింగ్
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421

క్లుప్తంగా

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిమర్రి: మండల కేంద్రం తాడిమర్రిలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఎనిమిది జతల వృషభాలు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన పోటీల్లో అనంతపురం జిల్లా యాడికి మండలం యంగన్నగారిపల్లి వాసుదేవరెడ్డి వృషభాలు నిర్ణీత 20 నిమిషాల్లో 1,550 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. సోమలదొడ్డి గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి వృషభాలు 1,500 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం రామతీర్థం గ్రామానికి చెందిన నాగరాజు యాదవ్ వృషభాలు 1,250 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. అనంతరం విజేత వృషభాల యజమానులకు ప్రథమ బహుమతి కింద రూ.70వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.50 వేలు, తృతీయ బహుమతి కింద రూ.30 వేలుతో పాటు నాలుగో బహుమతి కింద రూ.20వేలు, ఐదో బహుమతి కింద రూ.10 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు తాడిమర్రి మనోజ్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

నార్పల: బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్పల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వెంకటేశ్వర్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్‌తో కలిసి మీడియాకు వెల్లడించారు. బుక్కరాయసముద్రం మండలం సంజీవపురం గ్రామానికి చెందిన మహేష్ శుక్రవారం నార్పలలో బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి నిందితుడు మహేష్‌ను నార్పల శివారులో పోలీసులు అరెస్టు చేశారు.

ఈయన సక్సెస్ నెవర్ ఎండ్

- గోలీసోడాకు పునరుజ్జీవం తీసుకొచ్చిన యువ పారిశ్రామికవేత్త ఉదయ్‌కిరణ్‌రెడ్డి
- 'అనంత' నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వైనం







తమ ఫ్యాక్టరీలో తయారైన గోలీసోడాలను చూపుతున్న ఉదయ్‌కిరణ్‌రెడ్డి, జయదీప్‌రెడ్డి, ఫ్యాక్టరీలో గోలీసోడాలు తయారుచేస్తున్న మహిళా కార్మికులు

సక్సెస్ స్టోరీ

అనంతపురం కల్చరల్: భారతదేశ సంప్రదాయ పానీయం గోలీసోడా. సుయ్‌మంటూ శబ్దం చేస్తూ గోలీని కిందికి దించి సోడా తాగుతుంటే దాని రుచి అద్భుతం. ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం. కొన్ని దశాబ్దాల క్రితం వరకూ ఓ వెలుగు వెలిగిన సోడా దాహార్తి తీర్చే పానీయంగానే కాదు.. భోజనం అరగకపోయినా గోలీసోడా తాగి ఉపశమనం పొందేవారు. అయితే మారిన కాలానికి అనుగుణంగా పలు రకాల కూల్‌డ్రింక్స్ మార్కెట్లోకి రావడంతో 140 ఏళ్ల చరిత్ర కల్గిన గోలీసోడా ప్రాభవం తగ్గింది. అలాంటి గోలీసోడాకు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన యువ పారిశ్రామికవేత్త ఉదయ్‌కిరణ్‌రెడ్డి పూర్వవైభవం తీసుకొచ్చారు. 'నెవర్ ఎండ్' పేరుతో స్టార్టప్ కంపెనీగా మొదలై 'గోలీసోడా'ను కొత్త పుంతలు తొక్కించారు. వివిధ రకాల ఫ్లేవర్లు, అద్భుతమైన రుచితో గోలీసోడాను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

గోలీ సోడా ప్రస్థానమిలా..

బ్రిటీష్ వలస పాలకులు రాజ్యమేలుతున్న రోజుల్లో హిరమ్ కాడ్ అనే విదేశీయుడు భారతదేశంలో గోలీసోడా ప్రవేశపెట్టాడు. అనతికాలంలోనే ఈ సంప్రదాయ పానీయం గురించి దేశమంతటా పాకిపోయింది. ఆ తర్వాత గోలీసోడా లేని రోజులను ఊహించుకోలేకపోయారు. బ్రాండెడ్ కూల్‌డ్రింక్స్ ఎన్నొచ్చినా గోలీసోడా అంటే ఇష్టపడే వారు దాన్ని ఎక్కడ అమ్ముతున్నా వెళ్లి తాగొచ్చేవారు.

స్టార్టప్‌తో ఆకట్టుకుని..

శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం కొత్తూరుకు చెందిన పల్లి రమణారెడ్డి, అనూరాధ దంపతుల కుమారుడు ఉదయ్‌కిరణ్‌రెడ్డి.. ఆయన తన సోదరుడు జయదీప్‌రెడ్డితో కలిసి స్టార్టప్ కంపెనీగా 'నెవర్ ఎండ్' పేరుతో గోలీసోడా ఉత్పత్తులను ప్రారంభించారు. 'కూల్ డ్రింక్‌లు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ పాత సోడా అంటే ఏం క్లిక్ అవుతుంది' అని పెదవి విరిచిన వాళ్లే గోలీసోడా రుచికి ఫిదా అయిపోయారు. అనంతపురం నుంచి దేశ నలుమూలలే కాదు మలేషియా, అమెరికా (టెక్సాస్, డల్లాస్), దుబాయ్ వంటి విదేశాలకు సైతం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు. మొత్తం 150 ఫ్యాక్టరీలు.. 99 రకాల ఫ్లేవర్లు.. నిత్యం లక్షలాది మంది గోలీసోడా తాగే కస్టమర్లు.. ఇదేమీ చిన్న విషయం కాదు. ఈ ప్రస్థానం వెనుక అంతులేని శ్రమ ఉంది.

రసాయనాలు లేకుండా..

మాది సాధారణ కుటుంబం. చిన్నప్పుడు ఎన్నో కష్టాలు అనుభవించాం. ఉన్నత చదువులు అభ్యసించిన తర్వాత స్టార్టప్ కంపెనీ పెట్టాలని భావించి.. సమగ్ర అధ్యయనం చేశాం. ఇందులో గోలీసోడా కాన్సెప్ట్ బాగా నచ్చింది. అనుకున్నదే తడవుగా పరిశ్రమను ఏర్పాటు చేసి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాం. విదేశాల్లోనూ మా ఫ్రాంచైజీ తీసుకుంటున్నారు. మేము ఒక్కో బాటిల్‌ను 14 సార్లు శుభ్రపరిచి రీఫిల్ చేస్తాం. సోడా తయారీలో ఎలాంటి రసాయనాలు వాడకుండా సహజసిద్ధమైన పండ్ల రసాల రుచులనందిస్తున్నాం.

– ఉదయ్‌కిరణ్‌రెడ్డి, 'నెవర్ ఎండ్' గోలీసోడా యజమాని

నిరాధార ఆరోపణలపై పీపీ ఆగ్రహం

అనంతపురం: తాను అవినీతికి పాల్పడినట్లు నిరాధార ఆరోపణలు చేసిన న్యాయవాదిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) రాచమల్లు హరినాథరెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ జూనియర్ న్యాయవాది తనపై ఆరోపణలు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వాస్తవ విషయాలు అందరికీ తెలియజేసేందుకు శనివారం పీపీ మీడియా సమావేశం నిర్వహించారు. సదరు జూనియర్ న్యాయవాది తండ్రి ఎస్ఐగా పనిచేస్తున్నారని, ఆయనపైన అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఏసీబీ కేసులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. నల్లమాడలో పనిచేస్తున్న సమయంలో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఆ ఎస్ఐ సస్పెన్షన్‌కు గురయ్యారని తెలిపారు. తండ్రి, కుమారుడు ఇద్దరూ కలిసి ఇలాంటివి చాలా చేస్తుంటారని ఆరోపించారు. అనంతపురంలోని ఓబుళదేవనగర్‌లో వారికున్న రెండిళ్లల్లో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు బయటపడిందన్నారు. దీనిపై అద్దెకు ఉంటున్న మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఆయనపై కట్టెలతో దాడి చేయడంతో అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. బ్రాహ్మణపల్లి వద్ద స్కంద వెంచర్‌లో ధనలక్ష్మి అనే మహిళ కుమారుడిని రోనియో అనే మహిళ హత్య చేసిందని, ఈ కేసులో తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నట్లు వెల్లడించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో న్యూడ్ వీడియోలు, ఫొటోలు చూపించి ధనలక్ష్మి కుమారుడు బెదిరించాడన్న కారణంతో రోనియా హత్య చేసినట్లు కేసు నమోదైందన్నారు. అయితే ఈ కేసులో రాజీ కావాలని రోనియో తరఫున వాదిస్తున్న న్యాయవాది, మరో న్యాయవాది వచ్చి రూ.5 లక్షలకు రాజీకమ్మని ఆమెను వేడుకున్నారన్నారు. అందుకు ఆమె రోనియాపై నమ్మకం లేదని చెప్పగా, రూ.4 లక్షలు తమ వద్ద ఉన్నాయని కేసు వాయిదా వేయించాలని కోరారని చెప్పారు. ఈ అంశాన్ని జిల్లా జడ్జికి వివరించామని చెప్పారు. సాక్షిని రాజీ చేసుకుని, ఆ డబ్బు వీళ్లే తీసుకుని కేసు బలహీనంగా ఉన్నందున కేసు నడుపుతామని ముందుకు వచ్చారని ధనలక్ష్మి పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలోనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.

పోలీసులు వేధిస్తున్నారు!

- విచారణ చేసి వాస్తవాలు తెలుసుకోండి
- ఆత్మహత్యకు ముందు బంగారు వ్యాపారి సెల్ఫీ వీడియో
- సోషల్ మీడియాలో వైరల్



గౌసుల్లా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ సాయిప్రసాద్

తాడిపత్రిటౌన్: 'పంచాయితీ' పేరుతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బంగారు వ్యాపారి గౌసుల్లా శుక్రవారం స్టేషన్ ఎదుటే సైనేడ్ తాగి బలవన్మరణానికి పాల్పడిన విషయం విదితమే. అయితే పోలీసులు తనను వేధిస్తున్న తీరు, తన కటుంబ పరిస్థితి గురించి గౌసుల్లా కన్నీరుపెట్టుకుంటూ తీసుకున్న సెల్ఫీ వీడియో ఒకటి శనివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్నప్పటి నుంచి కష్టాలు అనుభవిస్తూ బతుకుతున్నానని, పుట్టిన పిల్లల్లోనే సంతోషం చూసుకుంటూ వారి కోసం బతుకుతున్నాని, అయితే పోలీసుల తీరు కలచివేస్తోందని చెప్పుకొచ్చాడు. 'సార్ (పోలీసులను ఉద్దేశించి) మీరు ఎవరు ఎలాంటి వారో తెలుసుకోవాలి. వాడు మంచివాడా చెడ్డవాడా.. వాడు ఎలా బతుకుతున్నాడు తెలుసుకొని విచారించాలి. డబ్బులు తీసుకురా.. అది దొంగ బంగారు అంటే ఎలా సార్. తెలిసినవ్యక్తి బ్యాంకులో వేలంలో బంగారు పోతుంది అంటే.. వారికి సాయం చేసినట్లు ఉంటుందని ఆరోజు డబ్బులు ఇచ్చి కొన్నాను. అదే నా తప్పు అయ్యింది. అది దొంగ బంగారు అని ఎలా తెలుస్తుంది' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

తప్పక న్యాయం చేస్తాం

పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్న గౌసుల్లా కుటుంబానికి తప్పక న్యాయం చేస్తామని సీఐ సాయిప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని పెద్దబజార్‌లో ఉన్న గౌసుల్లా ఇంటి వద్దకు సీఐ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

వీఆర్‌కు హెడ్‌కానిస్టేబుల్

బంగారు వ్యాపారిని పంచాయితీ పేరుతో వేధించిన తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ రెహమాన్‌ను ఎస్పీ ఆదేశాల మేరకు వీఆర్‌కు పంపారు.

మెరిసిన మట్టిలో మాణిక్యాలు

- పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్, ప్రైవేట్‌తో పోటీ
- ఇంటర్‌లో రాణించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

అనంతపురం ఎడ్యుకేషన్: వారు లక్షలాది రూపాయల ఫీజులు కట్టలేదు. అంతా కూలినాలి చేసుకుని కుటుంబాలను పోషించుకునే వారే. చాలామంది తల్లిదండ్రులు నిరక్షరాస్యులే. వారికి చదువులు లేవు కానీ పిల్లలపై గంపెడాశలైతే ఉన్నాయి. అందుబాటులో ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో చదివిస్తున్నారు. తమ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉండొచ్చుకానీ తమ చదువుకు ఆర్థిక పరిస్థితులు ఏమాత్రం ఆటంకం కావని నిరూపించారు ఆ విద్యార్థులు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ యాజమాన్యాల కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాను కాదని ఎక్కడో హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కర్నూలు లాంటి నగరాల్లో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ విద్యార్థులు మార్కులు సాధించారు. వారితో పోటీపడీ మార్కులు సాధించి పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ విద్యార్థులకు వచ్చిన మార్కులు చూసి వారికి చదువులు చెప్పిన అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తుండగా.... తల్లిదండ్రులు సంబరపడిపోతున్నారు. పైసా ఖర్చు లేకుండా తమ విద్యార్థులు సత్తా చాటారంటూ ప్రిన్సిపాళ్లు ధీమాగా చెబుతున్నారు.



పి.షమర్నాజ్, బి.ఆయేషా, కే.అరుణ, ఎస్.సఫియా



చాకలి ఐశ్వర్య, షేక్ తస్కిన్, ఆర్.హుమేరాసుల్తానా, ఎస్.పర్వీన్, పి.మానస, ఎస్.సింధు, డి.స్నేహ



పూజారి అర్చన, ఎం.నిష్టానజ్రీన్, ఇల్లూరు గోపిచంద్, కటిక స్నేహ, ఎన్. వెంకటనరేంద్ర, దాసరి లక్ష్మీ, ఏ.అరుణ్‌కుమార్

మొదటి సంవత్సరం ఫలితాల్లో మంచి మార్కులు పొందిన విద్యార్థుల్లో కొందరు

విద్యార్థి పేరు	గ్రూపు	మార్కులు	కళాశాల
ఎస్.సింధు	ఏఅండ్‌టీ	489	కేఎస్‌ఆర్, అనంతపురం
డి.స్నేహ	సీఎస్‌సీ	489	కేఎస్‌ఆర్, అనంతపురం
పూజారి అర్చన	ఎంపీసీ	459	జీజేసీ, కణేకల్లు
నిష్టానజ్రాన్	హెసీఎంఎల్	455	కేఎస్‌ఆర్, అనంతపురం
ఇ. గోపిచంద్	ఎంపీసీ	451	జీజేసీ, కణేకల్లు
కటిక స్నేహ	ఎంఎల్‌టీ	460	జీజేసీ, రాయదుర్గం
అరుణ్‌కుమార్	ఎంఎల్‌టీ	460	జీజేసీ, రాయదుర్గం
వెంకటనరేంద్ర	బైపీసీ	429	జీజేసీ, తాడిపత్రి
దాసరి లక్ష్మీ	ఐసీఎస్‌ఈ	450	జీజేసీ, తాడిపత్రి

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల్లో కొందరు

విద్యార్థి పేరు	గ్రూపు	మార్కులు	కళాశాల
పి.షమర్నాజ్	బైపీసీ	980	జీజేసీ, పామిడి
బి.ఆయేషా	బైపీసీ	976	జీజేసీ, కణేకల్లు
కే.అరుణ	సీఎస్‌ఈ	976	కేఎస్‌ఆర్, అనంతపురం
ఎస్.సాఫియా	సీఎస్‌ఈ	976	కేఎస్‌ఆర్, అనంతపురం
చాకలి ఐశ్వర్య	ఎంఎల్‌టీ	958	జీజేసీ, రాయదుర్గం
షేక్ తస్కిన్	ఎంపీసీ	954	కేఎస్‌ఆర్, అనంతపురం
హుమేరాసుల్తానా	ఎంపీసీ	953	కేఎస్‌ఆర్, అనంతపురం
ఎస్.పర్వీన్	హెచ్‌ఈసీ	950	కేఎస్‌ఆర్, అనంతపురం
పి.మానస	బైపీసీ	944	కేఎస్‌ఆర్, అనంతపురం

రమణీయం.. రంగనాథుడి కల్యాణం



ప్రత్యేక అలంకంరణలో స్వామి, అమ్మవార్లు



అశేష భక్తజన సందోహం నడుమ ముందుకు సాగుతున్న రథం

- స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

తాడిపత్రి: జయ జయ రంగనాథస్వామి నామ సంకీర్తనలు.. వేదపండితుల వేదోక్త మంత్రాల నడుమ రంగనాథుడి పరిణయ వేడుక రమణీయంగా జరిగింది. ఆలూరు కోన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, చైత్ర శుద్ధ పౌర్ణమి శనివారం ఉదయం మీన లగ్నంలో వేకువ జామున 4.45 గంటలకు వజ్రవైఢూర్యాలు, బంగారు నగలు ధరించి రంగనాథుడు, నవ వధువుగా శ్రీదేవి, భూదేవిలు ముస్తాబయ్యారు. పండితులు వేద మంత్రాలు పఠిస్తుండగా, ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి యజ్ఞోపవీతం చేశారు. వెంటనే సకల దేవతల ఆశీస్సులతో వేద మంత్ర పఠనంతో శ్రీ వారు అమ్మవారికి, అమ్మవార్లు శ్రీ వారికి జీలకర్ర బెల్లం పెట్టిన తంతును కనులపండువగా జరిపించారు. మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలు మోగుతుండగా శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల మెడలో మాంగల్యధారణ గావించారు. రంగనాథస్వామి, అమ్మవార్లకు తలంబ్రాల వేడుకను నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం ఘనంగా జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలను తీసుకున్నారు. రూరల్ సీఐ లక్ష్మికాంతరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

అడ్మిషన్స్

■ ఇంటర్ పాస్ స్టూడెంట్స్‌కి B.Sc. (నర్సింగ్). B.Sc (MLT), GNM (నర్సింగ్), DMLT (బ్లడ్ టెస్ట్ కోర్స్), గవర్నమెంట్ సీట్స్ కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్. సంప్ర: G.మురళి, 9030661651, అనంతపురం. [A-1558]

అడ్మిషన్స్

■ NEET లో సీటు రాదని చింతిస్తున్నారా? LONG TERM చేసి మళ్లీ సమయం వృథా చేయదలుచుకోలేదా? ప్రైవేట్ కాలేజీలో 1 కోటి రూపాయలు పెట్టి చదివే స్తోమత లేదని బాధపడుతున్నారా? ఆందోళన వద్దు - Docrus Consultancy మీ కోసం ఉంది! ₹18 లక్షల్లో రష్యాలో MBBS పూర్తి చేయండి, మీ డాక్టర్ కలను నిజం చేసుకోండి. NMC గుర్తింపు, నాణ్యమైన మెడికల్ విద్య, తక్కువ ఖర్చు. వీసా, అడ్మిషన్ వరకు పూర్తి సహాయం. ఉచిత కౌన్సిలింగ్ కోసం ఇప్పుడే సంప్ర. 6302827687 (వాట్సప్), 9110305054 . [A-1564]

REAL ESTATE

TO-LET

■ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, మంచినీరు పుష్కలం, బాడుగ Rs. 8000/- మాత్రమే. అనంతపురం టౌన్ నందు కళ్యాణదుర్గం రోడ్డుకు, Dr. రజాక్ హాస్పిటల్ వద్ద. Ph: 9951626131. [A-1571]

TO-LET

■ 2BHK Houses - 2, బాడుగకు కలవు. సంప్రదించండి : D.No: 10/370, కళింగ షాపింగ్ మాల్ ఎదురుగా, సరోజిని రోడ్, అనంతపురం. 9441377933. [SCA25002739]

APARTMENT FOR SALE

■ G+3, Present Balaji Ladies Hostel, RTO Office Road, ATP. D.No. 28/4/997/7 Hamali Colony, Revenue Ward 28. 2021 Construction : Each Apartment sharing rooms with 6 Bathroom & Latrins. Measurement : 60x40, West Facing. Contact No's: 9440777866, 7981959592. [A-1562]

PLOT FOR SALE

■ 10 సెంట్స్ వెస్ట్ ఫేస్ (66X66) నియర్ యూనియన్ బ్యాంక్ నియర్ హైవే 2 nd బిట్ జవహర్ భారతి హైస్కూల్ తపోవనం, ATP. సెల్ : 9347067464. [SCA25002746]

PLOT FOR SALE

■ ATP, సాక్షి ఆఫీస్ బ్యాక్ సైడ్, నియర్ పెట్రోల్ బంక్, రోడ్ ఫేసింగ్‌కు 200 అడుగులు వెడల్పుగల, 21 సెంట్లు కమర్షియల్ స్థలము అమ్మబడును. కాంటాక్ట్ డైరెక్ట్ ఓనర్: 6300772262. [A-1538]

LAND FOR SALE

■ ATP, రాప్తాడు దగ్గర, N.H. 44 హైవే రోడ్ ఫేసింగ్, 2.26 ఎకరాలు & ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ ఎదురుగా 12 సెంట్లు అమ్మబడును. కాంటాక్ట్ డైరెక్ట్ ఓనర్: 9553911999. [A-1539]

LEASE / RENT

■ COMMERCIAL SPACE 1750 Sft. AVAILABLE FOR LEASE / RENT @ S.J. Towers, Vidyuth Nagar Circle, Opp: Lakshmi Hospital, (Ground Floor IOB Bank & 1st Floor, Gooty Town Bank) 2nd Floor Vacant. Anantapur. Contact : 8886026786. [SCA25002741]

FOR RENT

■ ATP, ఓబులదేవనగర్, (విద్యుత్ నగర్ సర్కిల్ & అపోలో ఫార్మసీ సమీపంలో), 80 ఫీట్ రోడ్ పక్కనే, 1400 చ.అ. విస్తీర్ణం గల కమర్షియల్ బిల్డింగ్ బాడుగకు కలదు. బ్యాంకులు, క్లినిక్స్, ల్యాబ్, రిటైల్, ఆఫీస్‌లు, షోరూమ్‌లకు అనువైనది. సంప్ర: 9642138599. [A-1559]

SERVICES

BUSINESS OFFER

■ Big Business Opportunity. India's No.1 home automation smart switches manufacturing company is appointing District wise Distributors., franchise partners, all across Rayalaseema Region. 7993775414 9550301632 www.dveautomation.in [HA-325]

WANTED

■ కిసాన్ మిత్రలో NLM స్కీమ్ క్రింద రిలేషన్ షిప్ మేనేజర్స్, DMలు కావలెను. జీతం: మేనేజర్స్‌కి 25 వేలు, DM లకి 35 వేలు. అర్హత: 10th to డిగ్రీ వరకు. సంప్ర॥ 9392282701, 9000501816, 8341890291. [A-1568]

■ అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. # J.K. ఎంటర్‌ప్రైజస్, మాంటిస్సోరి స్కూల్ ఎదురుగా, గుత్తి రోడ్, అనంతపురం. సెల్: 80088 03109. [A-1567]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA ప్రాజెక్ట్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్స్‌తో సంబంధం లేకుండా ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9989452444. [A-1569]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1270235]

■ కావలెను. కేర్ టేకర్స్ నర్సులు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే వుండి చూసుకొనుటకు అత్యధిక జీతం+ వ+భో. ఆంధ్ర హోమ్‌కేర్స్ VJA ✆ 91608 35559, 93473 80332 [B-001]

■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA 25002700]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ KGR డెవలపర్స్ నందు మార్కెటింగ్ HEAD (జీతం 30K-50K+ Incentives) మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ కావలెను. జీతం(10K-15K+ Incentives) కర్నూలు. సెల్: 63040 30020 [L-002]

■ Required Collection Experienced Field Team Leaders & Collection Executives for Ananthapur, Kalyandurgam, Gooty, Guntakal, Tadipatri, Dharmavaram, Fixed Salary + Incentive + Travelling Allowance ✆ 81218 04781. [B-014]

■ హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల ఇడ్లీ మాస్టర్ కావలెను. జీతం: 20-24 వేలు, రూము, వసతి కలదు. సెల్: 9441143515, 9885149928. [A-1570]

■ WANTED SOLAR HELPERS. Q: ITI (ELECTRICIAN) SALARY: ₹ 9,000 # ANANTAPUR. 9160353879. [A-1573]

■ మార్కెటింగ్ బిజినెస్ చేయుటకు అనుభవం కలిగిన సేల్స్ మెన్ కావలెను. # ENR గ్రూప్ ఆఫ్ కంపెనీస్, 9441179555. [SCA25002736]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను, పేషేంట్లను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీతం: 18k Ph: 9640648899, 9640528899 [HA-1907]

■ నిరుద్యోగులకు శుభవార్త, అనంతపురం జిల్లాలోని అన్ని మండల, గ్రామపంచాయతీలలో ఇంటినంబర్లు వేయడానికి మండలాల వారీగా ఏజెంట్లు కావలెను. 8886868095. [SCA25002745]

■ డ్రైవర్స్ కావలెను. డ్రైవింగ్ లైసెన్స్, EXP: 3 సం॥, విద్యార్హత: 10th పాస్/ఫెయిల్. వయస్సు: 20–35 సం॥, జీతం: ₹ 15,500 + PF +ESIC, TA, O.T, భోజన సదుపాయం కలవు. # హుండాయ్ గ్లోవిస్-VPC, కియా, పెనుకొండ. 9066192421, 9390490947 [A-1572]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!

4 లైన్లు రూ. 270/-
అదనపు లైను రూ. 60/-
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307
DHARMAVARAM & PUTTAPARTHI : 9912220726, 7093150088
HINDUPUR & MADAKASIRA : 9912220723
GUNTAKAL & TADIPATRI : 9912220722
KADIRI : 7093150088
RAYADURG : 9010470185

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో సత్యదేవుడి వ్రతాలు



సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న భక్తులు

అనంతపురం కల్చరల్: చైత్రశుద్ధ పౌర్ణమి రాకతో నగరంలోని పలు ఆలయాల్లో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. వాడవాడలా భక్తులు పోటెత్తి భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించారు. స్థానిక అశోక్ నగర్‌లోని రమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయం, మొదటి రోడ్డు కాశీవిశ్వేశ్వరాలయం, స్థానిక వేమన టెలిఫోన్ భవన్ ఎదురుగా ఉన్న షిర్డీ సాయిబాబా దేవస్థానం, మూడవ రోడ్డు బాబామందిరంలో పెద్ద ఎత్తున సామూహిక వ్రతాలు జరిగాయి. అర్చకులు శాస్త్రోక్తంగా సత్యదేవుడికి షోడశోపచారాలను నిర్వహించి ఐదు వ్రత కథలను నియమనిష్ఠలతో జరిపించారు. పలుచోట్ల మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది.

దళితులను దగా చేస్తున్న కూటమి

అనంతపురం కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం దళితులను దగా చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెమీద నరసింహులు ఆరోపించారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పరిశ్రమల శాఖ నుంచి దళితులకు సబ్సిడీతో అందించే ఇటాచీ అవకాశాలను తొలగించారన్నారు. గతంలో కేవలం 35 శాతం మాత్రమే ఇచ్చేవారని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 45 శాతం సబ్సిడీ అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనూ దారుణమైన పరిస్థితులు చోటు చేసుకున్నాయన్నారు. లేపాక్షి వద్ద దళితులకు సంబంధించిన 200 ఎకరాల భూమిని బీజేపీ, టీడీపీలోని కొందరు ప్రజాప్రతినిధులు కబ్జా చేశారని ఆరోపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వివిధ పథకాల ద్వారా దళితుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితే కూటమి ప్రభుత్వంలో దళితులకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

వీధి బాలలను కాపాడుకుందాం

అనంతపురం కల్చరల్: వీధిబాలలు స్వేచ్ఛగా జీవించేందుకు అందరం సహకారం అందిద్దామని సీఆర్‌డీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సద్దాం హుస్సేన్ అన్నారు. అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం స్థానిక లక్ష్మీనగర్‌లోని క్రిసెంట్ రెయిన్‌బో హోమ్ అనాథ చిన్నారులతో కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లలో సహజంగా ఉండే ఇబ్బందుల వల్ల చాలా మంది వీధులలో స్థిరపడుతున్నారన్నారు. వారి జీవనం అస్థిరంగా ఉండి పెద్ద వారి ఆదరణ లేక అనేక సమస్యలకు కారణమవుతున్నారని తెలిపారు. దాదాపు 300 మంది ఆడపిల్లలను సంరక్షిస్తున్నామని పేర్కొన్నారు.

కమనీయం.. రథోత్సవం



మడుగుతేరును లాగుతున్న అర్చకులు

అనంతపురం కల్చరల్: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో రథోత్సవం జరిగింది. అర్చకులు నరసింహశాస్త్రి, హర్ష శర్మ, కిషోర్ తదితరులు మడుగుతేరును ప్రత్యేక పూజలతో ఊరేగించారు. సీతా సమేత కోదండ రాముడికి అభిషేకాలు, అలంకార సేవలు జరిగాయి. సాయంత్రం వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన పూలపల్లకీలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. భక్తమండలి ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆదివారం ఆలయంలో శ్రీరామ పట్టాభిషేకం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా హనుమజ్జయంతి

హనుమజ్జయంతి సందర్భంగా నగరంలోని ఆంజనేయుడి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. కోర్టు రోడ్డు ఆలయంలో స్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది.

మార్మోగిన గోవింద నామస్మరణ

అనంతపురం కల్చరల్: గోవింద భజన మండలి వారి ఆధ్వర్యంలో కులాలకు అతీతంగా సాగుతున్న ఇంటింటా గోవిందుడి భజన కార్యక్రమాల్లో భాగంగా శనివారం గోవింద సేవా సంఘం అధ్యక్షుడు రమణ నేతృత్వంలో గోవింద భజనలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ.. 365 శనివారాల గోవింద భజనలు నిర్విరామంగా చేయాలని నిశ్చయించామన్నారు. అందులో భాగంగా 200వ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాజా రాఘవేంద్ర, మల్లికార్జున, వెంకటస్వామి, రాజేష్, ప్రసాద్, నాగభూషణం బాబు, రవీంద్ర పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ వివరాలు..

డివిజన్లు	50
సచివాలయాలు	74
రోజూ నీటి సరఫరా	45 ఎంఎల్‌డీ
నీటి పన్ను బకాయి	రూ.14 కోట్లు
అనధికారికంగా ఉన్న అపార్ట్‌మెంట్ల కనెక్షన్లు	200లకుపైగా



బకాయిల గుదిబండ..!

- నీటి పన్ను వసూళ్లలో రెవెన్యూ వెనుకంజ
- ఏళ్ల తరబడి పేరుకుపోయిన బకాయి రూ.14 కోట్లు
- 200 అపార్ట్‌మెంట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయని అధికారులు
- రూ.లక్షల్లో ఆదాయానికి గండి

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థకు నీటి బకాయిలు గుదిబండగా మారాయి. ఏళ్ల తరబడి పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయడంలో నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం వెనుకడింది. ఇంటి పన్ను వసూళ్లలను కొద్దో గొప్పో చేస్తున్నారు తప్పితే క్షేత్రస్థాయిలో నీటి పన్ను వసూళ్లు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇప్పటి వరకు వరకూ రూ.14 కోట్ల వరకు నీటి పన్ను బకాయిలు ఉన్నాయి. నగరపాలక సంస్థలో మొత్తం 50 డివిజన్లు ఉన్నాయి. ఆ డివిజన్లకు సంబంధించి 74 సచివాలయాల పరిధిలో 45 వేల అసెస్‌మెంట్లు ఉన్నాయి. అందులో 726 వరకూ కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం పీఏబీఆర్ డ్యాంలో 2.7 టీఎంసీల నీరు ఉంది. ముద్దలాపురం ఫిల్ట్రేషన్ పాయింట్ నుంచి రోజూ 45 ఎంఎల్‌డీ నీరు నగరానికి వస్తోంది. వాస్తవంగా రెసిడెన్షియల్‌కు ప్రతి నెల రూ.100 చెల్లించాలి. కానీ నీటి పన్ను చెల్లింపులు పూర్తి స్థాయిలో జరగడం లేదు. వాస్తవంగా నగరపాలక సంస్థకు నీటి ఖర్చులు భారీగా ఉంటాయి. ముద్దలాపురం ఫిల్ట్రేషన్ పాయింట్‌లో రోజూ రెండు పంపులు నిరంతరంగా వినియోగిస్తుంటారు. కేవలం కరెంటు ఖర్చు నెలకు రూ.55 లక్షలు నుంచి 60 లక్షల వరకు ఉంటుంది. దీంతో పాటుగా లీకేజీలు, ఇతరత్రా ఖర్చులు ఉంటాయి. ఇలా నగర ప్రజలకు అందించే నీటి కోసం రూ.కోట్లలో ఖర్చు అవుతోంది. కానీ అధిక సంఖ్యలో నీటి పన్ను వసూళ్లు జరగడం లేదు.

నగరపాలక సంస్థకు నష్టం..

నగరంలో 500 నుంచి 1000 వరకు అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. కాగా అందులో 200లకుపైగా అపార్ట్‌మెంట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. నగరపాలక సంస్థలోని నీటి సరఫరా విభాగంలో పలువురు ఇంజినీర్లు, ట్యాప్ సిబ్బంది కుమ్మక్కై అపార్ట్‌మెంట్లకు ఇంత వరకూ ఆన్‌లైన్‌లో బిల్లు నమోదు చేయలేదని తెలిసింది. తద్వారా నగరపాలక సంస్థకు ప్రతి నెలా రూ.20 లక్షలకు పైగా నష్టం వాటిల్లుతున్నట్లు నగరపాలక సంస్థ సిబ్బంది చెబుతున్నారు. కానీ అధికారుల కనుసన్నల్లో కొందరు ఫిట్టర్లు అపార్ట్‌మెంట్ల నుంచి ప్రతి నెలా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తే నగరపాలక సంస్థకు ప్రతి నెలా కమర్షియల్‌గా రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది. కానీ ఆ దిశగా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

వసూళ్లపై దృష్టి సారిస్తాం



ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ఏడాది మార్చిలోనే రూ.15.39 కోట్లు వసూళ్లు చేసేలా చర్యలు తీసుకున్నాం. వాస్తవంగా ఒక్క నీటి బాటిల్ ఖరీదు రూ.20. అటువంటిది నగరపాలక సంస్థ 45 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తోంది. ప్రజలందరూ ముందు చూపుతో ఆలోచించి పన్ను చెల్లించాలి. నగరాభివృద్ధికి సహకరించాలి. అపార్ట్‌మెంట్ల వ్యవహారంపై లోతుగా ఆలోచించి, తగు చర్యలు తీసుకుంటాం.

– బాలస్వామి, కమిషనర్, నగరపాలక సంస్థ

సాక్షి ఎడిటర్‌పై కేసు నమోదు దుర్మార్గం



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

అనంతపురం టవర్‌క్లాక్: సాక్షి ఎడిటర్‌పై కేసు నమోదు కక్ష సాధింపు చర్య అని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. పత్రిక స్వేచ్ఛకు సంకెళ్లు వేసేలా సాక్షి ఎడిటర్‌పై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. గుంటూరు జిల్లా మాచర్లలో హరిచంద్రను దారుణంగా చంపితే బాధిత కుటుంబాలు తెలిపిన మేరకు వార్తలు రాస్తే ఎడిటర్‌పై ఎలా కేసులు నమోదు చేస్తారని ప్రశ్నించారు. తొమ్మిది నెలల పాలనలో దళిత, గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, భూకబ్జాలు పెరిగాయన్నారు. ప్రత్యక్షంగా జరిగే సంఘటనలు ఆధారంగానే సాక్షి దినపత్రికలో వార్తలు వస్తున్నాయన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛను పూర్తిగా హరించడమే అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలు చూస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. అక్రమ కేసులు ఎత్తి వేయకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుగమంచి శ్రీనివాసులు, హనుమంతు, శేషు, మధు, రామకృష్ణ, నాగేంద్ర, రాకెట్ల సూర్యనారాయణ, వెంకటేష్, కదిరయ్య పాల్గొన్నారు.

వాస్తవాలు ప్రచురిస్తే కేసులు పెడతారా?

అనంతపురం: పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనకు సంబంధించి వాస్తవ వార్తలు ప్రచురించిన నేపథ్యంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్.ధనుంజయ రెడ్డి, మరో ఆరుగురి విలేకరులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేపీ కుమార్ పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు కేసు ఆధారంగానే వార్త ప్రచురించడం పత్రికా ప్రమాణాలను పాటించడమే అన్నారు. ఈ క్రమంలో ఎడిటర్, ఆ వార్తలు రాసిన విలేకరులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం తగదని పేర్కొన్నారు.

కేసును ఖండిస్తున్నాం

పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో పి.హరిచంద్ర అనే వ్యక్తి హత్యకు సంబంధించి వారి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సాక్షి పత్రికలో వాస్తవాలు ప్రచురించారు. ఇందుకు ఎడిటర్ ధనుంజయ రెడ్డితో పాటు పాత్రికేయులపై ఏపీ పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడంపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇలాంటి పరిస్థితి రాష్ట్రంలో ఇంతకు మునుపెన్నడూ లేదన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛను పూర్తిగా హరించడమే అని మండిపడ్డారు. బాధిత కుటుంబీకుల వాంగ్మూలం ఆధారంగా ప్రచురించిన వార్తకు ఏకంగా పత్రిక ఎడిటర్‌ని బాధ్యుడిని చేయడం కరెక్ట్ కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి అన్యాయం జరిగినా పత్రికలు వారి తరఫున నిలబడతాయన్నారు. తమకు అనుకూలంగా వార్తలు రాయకపోతే అక్రమ కేసులు పెట్టడం సబబు కాదన్నారు.

వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం



వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం టవర్‌క్లాక్: భారత రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ నదీమ్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిజ్వాన్, ఏకేఎస్ ఫయాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూరు మహ్మద్, నదీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో లౌకిక వాదం ప్రమాదంలో పడిందన్నారు. లౌకిక వాదాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తులను అంబానీ, అదానీకి కట్టబెటేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎంఎం బాషా, వలి, కార్పొరేటర్లు రహంతుల్లా, అబ్బు సలేహా, నాయకులు గోల్డ్ బాషా, మధు, నియాజ్, జావిద్, లింగయ్య, సీపీఐ నాయకులు వలి, ఖాజా, రఫీ, అల్లీపీరా తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ ర్యాలీ..

అనంతపురం టవర్‌క్లాక్: వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నగరంలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మేయర్ వసీంతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కవులు, మేధావులు, ప్రజా, కుల సంఘాలు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మేయర్ వసీం మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. ఈ చట్టం ఉపసంహరించుకునేంత వరకూ ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రిజ్వాన్, నదీం అహ్మద్, ఫయాజ్ బాషా, నౌసర్, షఫీవుల్లా, నియాజ్, గోల్డ్ బాషా, సుఫీఖాజా తదితరులు పాల్గొన్నారు.

వధూవరుల పరిచయ వేదికకు స్పందన

అనంతపురం కల్చరల్: నగరంలోని మొదటి రోడ్డులో శనివారం జరిగిన చేనేత వధూవరుల పరిచయ వేదికకు స్పందన లభించింది. స్థానిక చౌడేశ్వరి మాత దేవాంగ భవన్ వేదికగా తొగట, పద్మశాలి, కుర్ణిసాలె, స్వకుల సాలె, సాలె, నేసే, దేవాంగలకు చెందిన యువతీ యువకులు సంబంధాలను కుదుర్చుకున్నారు. అధ్యక్షుడు అంపావతి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచీకరణ కాలంలో అందరూ దూరాభారం అయిపోతున్నారన్నారు. తమ కులాలకు చెందిన వధూవరులను ఎంపిక చేసుకోవడం కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలోనే చేనేతల్లోని అన్ని వర్గాల వారికి ప్రతి రెండవ శనివారం ఉచితంగా వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు 8639334492, 9908619775 నంబర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాయిప్రసాద్, మహాదేవ ప్రసాద్, కృష్ణమోహన్, చితంబరయ్య తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ కేంద్రాలతో కంపెనీలకే లాభం



మాట్లాడుతున్న రాంభూపాల్

అనంతపురం టవర్‌క్లాక్: సోలార్ విద్యుత్ వల్ల కంపెనీలకే లాభం చేకూరుతుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాంభూపాల్ అన్నారు. సోలార్ ప్లాంట్లతో రైతులకు కలుగుతున్న నష్టంపై శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో రైతుసంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. రాంభూపాల్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటు పేరుతో కార్పొరేట్ కంపెనీలకు భూములను కట్టబెడుతున్నారన్నారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు కోసం 1.90 లక్షల ఎకరాల భూమిని అప్పగించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇందులో అదాని గ్రూప్‌కు 75 వేల ఎకరాలు.. అంబానీ కంపెనీకి 46,555 ఎకరాలు కేటాయించాలన్న ప్రతిపాదన పెట్టారని పేర్కొన్నారు. భూములన్నీ లీజుల పేరుతో ఇవ్వనున్నారని, ఏడాదికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నాయని తెలిపారు. భూములకు ఎటువంటి రక్షణ ఉందన్నది మాత్రం ప్రశ్నార్థకంగా ఉందన్నారు. అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో నీటి కొరత ఉందని, ఉన్న నీటిని కాస్తా పరిశ్రమకు ఉపయోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.ఎం.బాషా, హరి, బాలరంగయ్య, విరూపాక్షి, రాజారామిరెడ్డి, రాయుడు, చెన్నరెడ్డి, వలి, సుధాకర్, పోతలయ్య, కదిరప్ప, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకీ, రాహుల్, సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన



పోస్టర్లు విడుదల చేస్తున్న మైనారిటీ, ఏఐవైఎఫ్ నాయకులు

అనంతపురం అర్బన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సంతోష్‌కుమార్ ధ్వజమెత్తారు. మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ తిరుపతిలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభల పోస్టర్లను సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మునిసిపల్ మాజీ చైర్మన్ నూర్ మహమ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, రిటైర్డ్ మాస్టర్ జక్రియ, సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్రేష్ తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన ప్రధాని మోదీ తన హామీని 11 ఏళ్లయినా అమలు చేయకపోగా ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్నారని ఆరోపించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జాకీర్ హుసేన్, బాషా, ఖాజా, నాయకులు శ్రీనివాస్, కుమార్, రాంబాబు, సురేంద్ర, నాగయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ

ఆత్మకూరు: పాపంపల్లి ఆర్డీటీ పాఠశాలలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు భోజన వసతి కల్పించేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. గొరిదిండ్ల పాఠశాల టీచర్ శశికళ దాతలను సంప్రదించగా.. బియ్యం, ఉప్మారవ్వ, కందిపప్పు, గోధుమ పిండిని ఆర్డీటీ ఉపాధ్యాయులకు అందజేశారు. ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు వన్నూరప్ప విద్యార్థులకు పెన్నులు అందించారు. విద్యార్థులకు ఆర్డీటీ ఉపాధ్యాయుడు నరసింహులు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



పి.పావని 466/470



ఎస్.అతినాఖానం 466/470



షేక్ అప్సానా 436/440



ఓలేటి అనుష్కా దేవి 991/1000



షేక్ ఫైజా నిఖాత్ 991/1000



అభిత తేజశ్విని 988/1000



లాస్య సంహిత 464/470

అనంతపురం ఎడ్యుకేషన్: ఇంటర్ ఫలితాల్లో నగరంలోని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో మార్కుల పంట పండించారు. నారాయణ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో పి.పావని, ఎస్.అతికాఖానం 470 మార్కులకు 466 మార్కులు సాధించారు. 19 మంది 464 మార్కులు, 460 మార్కులకు పైగా 122 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో షేక్ అప్సానా 440 మార్కులకు 436 మార్కులు సాధించింది. సీనియర్ ఇంటర్ విభాగంలో ఓలేటి అనుష్కాదేవి, షేక్ ఫైజా నిఖాత్ 991 మార్కులు సాధించారు. 985 మార్కులకుపైగా 32 మంది, 980కు పైగా 80 మంది విద్యార్థులు, 950కు పైగా 475 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో ఎం.అభిత తేజశ్విని 988 మార్కులు, నిత్యశ్రీ 986 మార్కులు సాధించారు. వీరిని నారాయణ కళాశాలల కోర్ డీన్ బద్రీనాథ్, డీన్ శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ డీన్లు వెంకటనారాయణ, సుధాకర్‌రెడ్డి, డీజీఎం వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాళ్లు శైలజ, హిమబిందు, రవిశంకర్‌రెడ్డి, ఓబన్నగౌడ్, శ్రీధర్‌బాబు, శిఖామణి అభినందించారు.

మెరిసిన శ్రీచైతన్య విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు మెరిశారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో షేక్ ఫిర్దోస్ 466, బైపీసీ విభాగంలో అనన్య శౌరి, ఖుర్షియా తహసీన్ 435 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 460 మార్కులకు పైగా 18 మంది విద్యార్థులు, బైపీసీ విభాగంలో 430 మార్కులకు పైగా 9 మంది విద్యార్థులు సాధించారు. వీరిని ఏజీఎం మురళీకృష్ణ, డీన్ ప్రసాద్ శర్మ, ప్రిన్సిపాల్స్ దుర్గేష్, కిషోర్ అభినందించారు.

రాణించిన 'గ్లోబల్' విద్యార్థులు

స్థానిక గ్లోబల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించారు. సీనియర్ ఇంటర్‌లో గొల్లపల్లి అశ్రిత 989, గొడ్డుమర్రి భవ్యశ్రీ 988, వి.స్పందన 988 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ బైపీసీలో బి.విద్యశ్రీసాయి, బి.మెర్సీగ్లాండీ 977 మార్కులు, జూనియర్ ఇంటర్‌లో ఎ.శ్రావణి, దూదేకుల అనూష, ఎం.యామిని 464, జి.తనుశ్రీ, బి.శాలిని 463 మార్కులు సాధించారు. గ్లోబల్ కళాశాల యాజమాన్యం, అకడమిక్ డీన్ ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

విజ్ఞాన్ విద్యార్థుల సత్తా

విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ ఎంపీసీలో కె.విష్ణుకుమార్ 456, వై.కాశ్యప్‌కార్తీక్ 455 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో అమిష్ సత్యశర్మ 970, కౌశల్య 956 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ ఎం.శివశంకర్, ప్రిన్సిపాళ్లు రమాదేవి, తులసీదాస్ అభినందించారు.

రాప్తాడు: ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ, ఏపీ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేజీబీవీ కళాశాలలో మొదటి సంవత్సరంలో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. వారిలో 34 మంది విద్యార్థులు పాసయ్యారు. ఎం.వనజ 420, డి.కీర్తి 412 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 32 మంది విద్యార్థులు పాసయ్యారు. బి.ప్రమీలా వాణి 941, జి.భవాని 928 మార్కులు సాధించారు. ఏపీ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 28 మంది పాసయ్యారు. యమున 434, జ్ఞానేశ్వరి 440, మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో 40 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 29 మంది ఉత్తీర్ణులయ్యారు. మేఘన 962, హర్షిత 956, హరిణి పూర్ణ 934 మార్కులు సాధించారు.

ఆత్మకూరు: కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి 32 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారు. లేఖ 485 మార్కులు సాధించింది. ద్వితీయ సంత్సరానికి సంబంధించి 33 మంది పరీక్ష రాయగా 27 మంది ఉత్తీర్ణులయ్యారు. యోహిత 954 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ లీమారోజ్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 98 మంది పరీక్షలు రాయగా 81 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 91 మంది పరీక్షలు రాయగా 89 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రినిపాల్ శంకరయ్య తెలిపారు.

ఆవుకు ఆపరేషన్

అనంతపురం అగ్రికల్చర్: గర్భాశయం బయటకు వచ్చి ఈనలేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ఆవుకు ఆపరేషన్ చేసి బతికించారు. స్థానిక ఇస్కాన్ గోశాలలో శుక్రవారం రాత్రి గిర్ జాతికి చెందిన ఆవు ఈనలేక ఇబ్బంది పడుతుండటంతో స్వచ్ఛంద సేవకుడు శ్రీనివాసులు పశుశాఖ ఏడీ డాక్టర్ పద్మనాభం దృష్టికి తీసుకెళ్లారు. డాక్టర్ పద్మనాభం తన బృందంతో రాత్రికి రాత్రే వెళ్లి పరిశీలించారు. గర్భాశయం బయటకు రావడంతో సమస్య జఠిలంగా ఉందని గుర్తించారు. కనీసం ఆవు ప్రాణాలైనా కాపాడాలనే ఆలోచనతో ఆవుకు నొప్పి లేకుండా ఎపిడ్యూరాల్ అనస్తీసియా ఇచ్చారు. గర్భాశయం లోపల దూడ తల మెలితిరిగి ఉండటంతో రెండు గంటల పాటు శ్రమించి దూడను తలకిందులుగా చేసి బయటకు తీశారు. అప్పటికే ఉమ్మునీరు తాగి, ఇతరత్రా సమస్యలతో దూడ ఇబ్బంది పడుతుండటంతో దూడ నోటిలోకి గాలిని ఊదడం, సీపీఆర్ ఇచ్చినా దూడను బతికించలేకపోయారు. దూడ బయటకు వచ్చినా ఆవు తీవ్రంగా ఇబ్బంది పడుతుండటంతో గర్భాశయాన్ని యథాస్థానంలో కుటి కుహరంలో పెట్టి వెలుపలికి రాకుండా రోప్‌ట్రస్స్ అనే టెక్నిక్‌ను ఉపయోగించారు. ఆవుకు అవసరమైన ఫ్లూయిడ్స్, క్యాల్షియం, యాంటీబయాటిక్స్, యాంటీ హిస్టమైన్స్ అందించారు. అర్ధరాత్రి సమయంలో స్పందించి ఆవు ప్రాణాలు కాపాడిన డాక్టర్ పద్మనాభం బృందానికి ఇస్కాన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

26 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

అనంతపురం: ఏపీ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఏప్రిల్ 26 నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీ డబ్ల్యూజేయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ చైర్మన్ మచ్చా రామలింగా రెడ్డి తెలిపారు. క్రికెట్ నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న వారు ఈనెల 22వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 9490062555 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

విద్యార్థి అదృశ్యం



పూజారి చరణ్ (ఫైల్)

అనంతపురం: నగరంలోని రైతు బజార్ వద్ద ఉన్న పేస్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న పూజారి చరణ్ అనే విద్యార్థి శనివారం మధ్యాహ్నం 1 గంటకు స్కూల్ వదిలిన తర్వాత ఇంటికి వెళ్లలేదు. ఎక్కిడికో వెళ్లిపోయాడు. బుక్కరాయసముద్రానికి చెందిన పి.రామాంజనేయులు తన కుమారుడు పూజారి చరణ్ అదృశ్యమైనట్లు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పూజారి చరణ్ వివరాలు తెలిస్తే టూ టౌన్ సీఐ ఫోన్ నెంబర్లు 9440796806, 9346917119 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.